

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 27 | ఆగష్టు | 2023 | పేజీలు : 9


## అధికారులు సమన్వయంతో పనిచేయాలని: కలెక్టర్ కర్ణన్

**చింతపల్లి ఆగస్టు 26 (మనం న్యూస్):**



అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే గ్రామాలలో సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ వి. కర్ణన్ తెలిపారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో 18 సంవత్సరాల నిండిన ఒక్కరూ పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. బిఎల్వోలు ఇంటింటికి తిరుగుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల పేర్ల వివరాలను సేకరించి అంతర్జాలంలో పొందుపరచాలని వారికి సూచించారు. సమాజంలో ఓటు హక్కు చాలా ప్రాముఖ్యమైనదని బాధ్యతయుతంగా ఓటు నమోదు చేసుకునే కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీడీవో రాజు, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**– రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**




**భువనగిరి, ఆగస్టు 26 (మనం న్యూస్):** పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శనివారం నాడు ఆయన రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ధ్రువీకరణ, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, రెండవ ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం కల్పించాలని నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యాచరణపై పక్కా ప్రణాళిక తయారు చేయాలని, యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్లు, డెత్, షిఫ్ట్ అయిన ఓటర్లు లేకుండా ధృవీకరించాలని, ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటించాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా జనాభా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్లలో యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించి, వారి నిష్పత్తి పై సమాచారం అందించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేర జనాభా, ఓటర్ నిష్పత్తి, లింగ నిష్పత్తి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, సూపరింటెండెంట్ రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తే పెన్షన్లు, కరెంటు బంధు అవుతుంది

**తిరుమలగిరి ఆగస్టు26(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకందే ఆసరా పింఛన్లు రైతులకు 24గంటల కరెంటు బంద్ అవుతుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో దివ్యాంగులకు పెంచిన పింఛన్ మంజూరి పత్రాలను అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి ఉన్న రాజస్థాన్, కర్ణాటక, చత్తీస్‌గౌడ్ రాష్ట్రాలలో 400రూపాయల నుండి 1000 రూపాయలకు మించి పెన్షన్లు ఇవ్వడం లేదని చెప్పారు. ప్రధాన మంత్రి మోడి గుజరాత్ రాష్ట్రంలో కూడా 1000 రూపాయాలకు మించి పింఛన్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఎన్నికల రాగానే అమలు గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరు అడగకుండా దివ్యాంగులకు రూ. 3016ల నుండి రూ. 4016లు వరకు ఫించన్లు అందిస్తున్నారని చెప్పారు. జిల్లాలో 19460 మంది దివ్యాంగులకు పెంచిన ఫించన్లు అందుతాయని చెప్పారు. పేదలకు కోసం అనేక సంక్షేమ పథకాలు రైతులకు 24గంటల ఉచిత విద్యుత్తు పంట పెట్టుబడి కోసం




సంవత్సరానికి ఎకరానికి పదివేలు, రైతు బీమా కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, కేసీఆర్ కిట్లు అన్ని వర్గాల ప్రజలకు సహాకరం అందిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్ని వర్గాల ప్రజలను ఆదరించి ఆసరా ఫించన్లు అడగకుండా పెంచి ఆదరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకుందామని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో చివరి భూములకు గోదావరి జలాలను బీడు బూములను నీరు అందించి పచ్చని పైరులతో పంటలు పండించే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఈకార్యక్రమంలో రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఎ. రజాక్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ వెంకటనారాయణగౌడ్, పీడి కిరణ్‌కుమార్, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్, వైస్ ఛైర్మన్ ఎస్. రఘునందన్‌రెడ్డి, ఎంపీపీలు నెమరుగొమ్ముల స్నేహలత, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీలు దూపటి అంజలి, దావుల వీరప్రసాద్‌యాదవ్ తహసిల్దార్ రమాణారెడ్డి, ఎంపీడీవో జి. శోభారాణి, ఎంపీఓలు మారయ్య, సందీప్, దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారం కాంగ్రెస్ దే

**– ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12స్థానాలు గెలుస్తాం – హుజూర్‌నగర్–కోదాడలో 50వేల మెజార్టీ సాధిస్తాం**
**– నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హుజూర్‌నగర్,ఆగస్టు26,మనంన్యూస్:** ఎన్నికల సర్వేలు అన్ని కాంగ్రెస్ వైపే ఉన్నాయని 70స్థానాలు గెలిచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ భవన్‌లో శనివారం నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనాయకులు, బూత్‌లెవల్ ఏజెంట్లతో ఓటర్ జాబితా సవరణ పై నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూపంపిణి, ముస్లీం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్ధపు మాటలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై, ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు బణాయిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు, అటవి భూముల అక్రమణలు, కమిషన్లతో అక్రమంగా సంపాదించి డబ్బుతో మళ్ళీ గెలవాలని చూస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఎమ్మెల్యేలు, ప్రభుత్వంపై ప్రజలకున్న వ్యతిరేఖతే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని



అన్ని సర్వేలు చెపుతున్నాయన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని హుజూర్‌నగర్‌లో నేను, కోదాడలో నా సతీమణి ఉత్తమ్‌పద్మవతి 50వేల మెజార్టీతో గెలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, భూక్య మంజునాయక్, మోతీలాల్‌నాయక్, గోపాలనాయక్, సుబ్బారావు, బాచిమంచి గిరిబాబు, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, గల్లా వెంకటేశ్వర్లు, సుంకరి శివరాం, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరితహార కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 7.7శాతం పెరిగిన పచ్చదనం

**భువనగిరి, ఆగస్టు 26 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాలను పెద్ద ఎత్తున్న చేపట్టి ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటిందని, రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సూల్తానియా అన్నారు. శనివారం నాడు స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా భువనగిరి



మండలం తుక్కాపూర్ గ్రామంలో..

2లో...

# హరితహార కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 7.7శాతం పెరిగిన పచ్చదనం

(మొదటిపేజీ తరువాయి)

...జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము హరితహారం కార్యక్రమాలను పెద్ద ఎత్తున్న చేపట్టి ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని, ఈ రోజు రాష్ట్రంలో ఒకేసారి కోటి మొక్కలు నాటుకుంటున్నామని, రాష్ట్రంలో అటవీ శాతం పెరగాలని, ప్రజలకు మంచి ఆక్సిజన్ అందాలని ముఖ్యమంత్రి హరితహారం ప్రవేశపెట్టారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమం జరగలేదని, ఇంత తక్కువ సమయంలో పచ్చదనం పెరిగిందని, మన చుట్టుపక్కల చూస్తే ఫలితాలు తెలుస్తాయని, రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని, ఇందుకు కారణం హరితహారం కార్యక్రమాలేనని, ఇది నేను చెబుతున్న మాట కాదని, దేశంలో సర్వే జరిపిన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వారు చెప్పారని, ఒక పద్ధతి ప్రకారం జరిగిందని అన్నారు. నిజంగా గ్రామాలలో ఏమేమి వసతులు ఉండాలనే ఆలోచనలతో పల్లెప్రగతి కార్యక్రమాల ద్వారా ఏ గ్రామానికి అవసరమైన మొక్కలను ఆ గ్రామంలోనే నర్సరీ ఏర్పాటుతో పెంచడం, ప్రతి ఊరిలో పల్లెప్రకృతి వనాలు, బృహత్ పల్లెప్రకృతి వనాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ చూసినా పచ్చదనం కనబడుతుందని, రోడ్ల ప్రక్కన బ్రహ్మాండంగా అవెన్యూ ప్లాంటేషన్ జరుగుతున్నదని తెలిపారు. రోడ్ల వెంబడి పెంచిన పచ్చదనం చూస్తేనే తెలంగాణ రాష్ట్రంలోనికి ప్రవేశించామని అర్థమవుతున్నట్లు అందరూ చెబుతున్నారని అన్నారు. ఎక్కడ చూసినా చెట్లు తప్ప ఇంకేమి కనబడడం లేదన్నారు. ఇంటింటా సేకరించిన చెత్తతో డంపింగ్ యార్డులలో వర్మి కంపోస్టు చేయడం వలన గ్రామ పంచాయితీలు ఆదాయం సమకూర్చుకుంటున్నాయని, అంతే కాక చెత్త సేకరణ ద్వారా దోమల బాధ ఉండదని, ఇవన్నీ ఆలోచించి ముఖ్యమంత్రి గ్రామాలలో మౌళిక వసతులు పెంచారని, వైకుంఠధామాల ఏర్పాటు, ట్రాక్టర్, ట్యాంకర్స్ ఏర్పాటుతో గ్రామ పంచాయితీలలో పర్మనెంటు మార్పులు వస్తున్నాయని, అందరూ భాగస్వామ్యులు అయితే గ్రామాలు ఇంకా ముందుకెళ్తాయని అన్నారు. ముఖ్యమంత్రి కోటి మొక్కల ఆలోచనను అందరూ పాటించాలని, చెట్లు నాటడం, నాటిన వాటిని సంరక్షించడం మన బాధ్యత అన్నారు. విద్యార్థులు ఈ రోజు నాటిన మొక్కలను భవిష్యత్తులో చూస్తే వారికి ఎంతో తృప్తినిస్తాయని అన్నారు. ఇవే కాకుండా ముఖ్యమంత్రి పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారని, విద్యార్థులు ఇంగ్లీషులో తర్ఫీదు అవుతున్నారని అన్నారు..భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంతటి పచ్చదనం ఇప్పుడు మనం కళ్లారా చూస్తున్నామని, 2014 ముందు ఎక్కడ చూసిన కనుచూపు మేరలో చెట్లు, పచ్చదనం లేక ఎడారిలా ఉండేదని, బావులలో నీరు లేక, కరెంటు లేక, ఎలా బ్రతుకుతామనే కష్టాలు వుండేవని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్నాక ముఖ్యమంత్రి కరెంటు కష్టాలు తొలగించారని, తెలంగాణ గురించి తెలిసిన ముఖ్యమంత్రి రావడం, హరితహారం నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం వలన చల్లదనం, ఎక్కడ చూసినా చెరువులు నిండు కుండలా ఉన్నాయని, హరితహారం ఎంతో గొప్ప కార్యక్రమమని, కొడుకులను, బిడ్డలను సాదుకున్నట్లే చెట్లను సాకితే మానవ మనుగడ అభివృద్ధి చెందుతుందని, హరితహారం ద్వారా పెద్ద చెట్లతో గ్రీనరీ పెరిగిందని, చెట్లను కాపాడుకోవలసిన బాధ్యత మనపై వుందని, తుక్కాపూర్ గ్రామంలో గ్రామ పెద్దలు పార్టీలకతీతంగా ముందుకు వచ్చి అభివృద్ధి పనులలో భాగస్వాములు కావడం పట్ల అభినందించారు. జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా ఈ రోజు జిల్లాలోని 421 గ్రామ పంచాయితీలు, 104 మున్సిపల్ వార్డులలో 4 లక్షల మొక్కలు నాటుకుంటున్నట్లు తెలిపారు. తుక్కాపూర్ గ్రామంలో గతంలో పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేసి 4 వేల మొక్కలు నాటామని, అలాగే 30 వేల మొక్కలతో బృహత్ పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వారు తుక్కాపూర్ గ్రామం పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, ఎంపిపి నరాల నిర్మల, జడ్పీటిసి బీరుమల్లయ్య, మండల అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, తహశీలుదారు అంజిరెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ నోముల పద్మ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎంపిటిసి మల్లేశ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 26 మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి జరుగుతుందనిబిజెపి సూర్యాపేట నియోజకవర్గ సెంట్రల్ పార్టీ ఇంచార్జ్ పాండిచ్చేరి ఎమ్మెల్యే ఆర్కె అశోక్‌బాబు అన్నారు. శనివారం స్థానిక బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ...... గ్రామాలలో రైతు వేదికలు, స్మశాన వాటికలు, డంపింగ్‌యార్డ్ నిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు కోసం లబ్ధిదారులకు రూ. 12వేలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గత 9 ఏండ్ల పరిపాలనలో సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, అత్యాచారాలలో, హత్యల్లో మొదటి స్థానంలో ఉందని, మద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తు, విద్యకు చివరి ప్రాధాన్యత అన్నట్లుగా ప్రభుత్వం వైఖరి ఉన్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని లక్షల ఇళ్లనైన మంజూరు చేయడానికి ప్రధాని మోడీ సిద్ధంగా ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు, కౌన్సిలర్ పల్స మహాలక్ష్మీ, నాయకులు కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, మల్సూర్, మీర్ అక్బర్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కౌన్సిలర్



**తిరుమలగిరి ఆగస్టు 26 మనం న్యూస్:** పట్టణంలోని ఎనిదవ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్ల పనులను శనివారం స్థానిక కౌన్సిలర్ అనసూర్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాములు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి



**తుంగతుర్తి ఆగస్టు 26 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ హయంలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని స్థానిక ఎంపిపి గుండగాని కవిత అన్నారు. శనివారం మండల పరిధిలోని గానుగ బండ జడ్పీ నిధులతో రూ. 5 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పల్లెల్లో మౌళిక సధుపాయాలు గణనీయంగా పెరిగాయని, సిఎం కెసిఆర్ గ్రామాల అభివృద్ధి అత్యంత ప్రాధ్యానతను ఇచ్చారని గుర్తుచేశారు. రోడ్లు, ప్రతి ఇంటికి భగీరథ నీరు, వైకుంఠ దామం, హరితహారం తదితర సధుపాయాలు కల్పించిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. అనంతరం గ్రామంలోని బిఆర్ఎస్ కార్యకర్త పోలేపాక లింగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సర్పంచ్ నల్లు రామచంద్రరెడ్డి, క్వింటాబియ్యం, రూ. 5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీంసింగ్‌నాయక్, కార్యదర్శి కృష్ణ, నాయకులు రాములు గౌడ్, సీతయ్య, పరమేష్, శ్రీను, దుర్గయ్య, సూర్యప్రకాశ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తిరుమలగిరి ఆగస్టు 26 మనం న్యూస్:** మదర్ థెరిస్సా, దేవుల పల్లి గణేష్‌ల పుట్టిన రోజును పురస్కరించుకుని పట్టణంలోని మాలి పురంలోని బుడగ జంగాల కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, గాదరబోయిన సురేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాలలో చర్చించిన విషయాలను బహిర్గత పర్చకూడదు: జడ్పీ చైర్ పర్సన్

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 26 మనం న్యూస్:** జడ్పీ సమావేశాలలో ప్రజా ప్రతినిధులు చర్చించిన విషయాలను, సమస్యలను ఆయా మండ లాలలో బహిర్గతం చేయకూడదని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక అధికారులకు సూచించారు. శనివారం ఆమె అధ్యక్షతన నిర్వహించిన ఒకటి, రెండు, నాలుగు, ఏడవ సంఘ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజా ప్రతినిధులు జిల్లాలోని ఆయా మండలాలలో ఉన్న సమస్యలను సమావే శంలో సంబంధిత అధికారులకు తెలియజేస్తారని, ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలే తప్పు ఆ చెప్పిన సమస్యలను ఆయా మండలాలలో చర్చించకూడదన్నారు. అనంతరం సమావేశంలో జడ్పీటిసీలు తమ మండలాలలోని సమస్యలను సమావేశంలో చర్చించారు. నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రగతి నివేదికను వినిపిస్తుండగా పలు మండలాలలో అక్రమంగా చెరువు ఆయకట్టు మట్టి తరలిస్తున్నారని, హైవేలకు దగ్గరగా ఉన్న చెరువుల ఆయకట్టును పూడ్చి అక్రమంగా డబ్బుకొట్లను ఏర్పాటు చేసుకుంటున్నారని, సూర్యాపేట జిల్లా నుండి నల్లగొండ జిల్లాకు ప్రభుత్వ స్థలాలలోని మట్టి అక్రమంగా వందల ట్రాక్టర్ల ద్వారా తరలించడం జరిగిందని, ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లాలో 20 వైకుంఠదామాలకు స్థలాల కొరత ఉన్నదని ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకువాలని డిపిఓ కోరారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలోని వైకుంఠదామాలు గ్రామాలకు దూరంగా ఉండటం వల్ల విద్యుత్ సమస్య ఉందని, అందుకుగాను సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని, వాటిల్లో నీటి వసతికి సిమెంట్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా



బయో గ్యాస్‌తో మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ లో పని చేస్తున్న సిబ్బందికి రూ. 7 వేలను చెల్లించడం సరికాదని, వారి కుటుంబ పోషణకు తగినట్లుగా జీతం చెల్లించాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ఎంత మొత్తం చెల్లిస్తున్నారు, వారి పని విధివిధానాలు ఎలా ఉన్నాయో అధికారికంగా పేపర్‌లో రాసి ఇవ్వాలని అధికారులను ప్రజా ప్రతినిధులు అడిగారు. మిషన్ భగీరథలో పని చేస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యుత్ తీగలు కొన్ని గ్రామాలలో కిందకు వేలాడుతు ప్రమాదకరంగా మారాయని, వాటిని ఎవరికి తగలకుండా ఎత్తులో పెట్టాలన్నారు. సర్వేరియర్‌లకు రైతుల గెట్లు, హద్దు రాళ్ల విషయంలో సమస్యలు తలెత్తితే సరైన సమయంలో రావడంలేదని అన్నారు. విద్యాధికారిపై మరోమారు జడ్పీటి సీలు అసహనం వ్యక్తం చేశారు. ఆయన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస ్తన్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్, జడ్పీటిసిలు కందాల దామోదర్‌రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, దావుల వీర ప్రసాద్‌యాదవ్, నర్సయ్య, శైలజ, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇమ్రాన్, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం.

## – రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి:కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి

**కోదాడ,ఆగష్టు 26 మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.శనివారం మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పందిరి నాగిరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.నేను కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని ప్రజలందరూ ఆదరించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరు సంతోషంగా లేరని గత ఎన్నికల్లో బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు .రైతుల,రైతు కూలీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ వారి సంక్షేమానికి పెద్ద పీట వేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జలంధర్,పాషా,రామకోటయ్య, రాజేష్, సాయి,కుమారి,సుజాత,నాగమ్మ తదితరులున్నారు.



## మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షునిగా చిట్యాల సైదులు నియామకం



**చిట్యాల, (మనంన్యూస్):** జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ ఆదేశానుసారం మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ బొంగరాల మట్టయ్య ఆధ్వర్యంలో. మాడుగపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులుగా చిట్యాల సైదులు , ప్రధాన కార్యదర్శి దర్శనం శ్రీను ఉపాధ్యక్షులుగా చెరుకుపల్లి రాజు , వల్లపుదాస్ కిరణ్, కార్యదర్శులుగా బొంగరాల చక్రపాణి, సతీష్ ప్రచార కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా సురేందర్ ను, మరో పది మంది తో కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శనం రాంబాబు పగడాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "లక్ష పదమూడు వేయిల రూపాయలు ఆర్థిక సహాయాలు అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు



**నకిరేకల్, ఆగష్టు 26,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో అకాలమరణం చెందిన, ప్రమాదంలో గాయపడిన మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న, వారికి 1,13,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు.ఆర్థిక తీసుకున్నా వారిలో షేక్ సయ్యద్,బొన్క ముత్తయ్య,గొడ్డేటి పెద్ద సైదులు,నిమ్మల బిక్షం బొల్లేద్దు రత్నయ్య,చిలుముల యల్లమ్మ, కందికంటి సోమయ్య, కందికంటి మైరామయ్య,కందికంటి వెంకులు,అయితగోని గురువయ్య, అబ్బగోని లక్ష్మీ,గాదరి సైదమ్మ, దోరేపల్లి క్రిష్ణ,మాచర్ల వెంకన్న,మరియు గ్రామపర్యటనలో పేద,వృద్ధుల మందులకు మరియు నిత్యవసరాల కొనుగోలుకు 8000 ఆర్థిక సహాయం చేసిన బచ్చుపల్లి గంగాధర్ రావు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీను యాదవ్,వార్డు సభ్యులు పోలగోని రాములు గౌడ్ చైర్మన్ గునగంటి సురేష్ గౌడ్ ,ఎస్సీ సెల్ మండల నాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య,కందికంటి రమేష్, తుమ్మల నాగేష్ గౌడ్ ,కల్లెం ఈదయ్య,షెక్ మున్నీర్,తుమ్మల క్రిష్ణ గౌడ్,కందికంటి యల్లయ్య,చిలుముల శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలి... ఎంపీపీ సునీత



**వేములపల్లి ఆగష్టు 26( మనం న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూరి చేయాలని ఎంపీపీ పుట్టల సునీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రతిసారి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పి దానిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిలిపివేశారన్నారు. మరో మారు అధికారంలోకి వచ్చేందుకే గృహ లక్ష్మీ పథకాన్ని తీసుకువచ్చారని, వీటిని సైతం తమ అధికార పార్టీకి చెందిన వారి పేర్లు మాత్రమే లబ్దిదారుల జాబితాలో చేర్చి అసలైన నిరుపేదలకు ఈ పథకంలో స్థానం లేకుండా చేయడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చిందని బారాస పాలనలో మాత్రం కేవలం తమ పార్టీ వారికే ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీలకతీతంగా అసలైన పేదవాడికి గృహ లక్ష్మీ పథకం కింద ఇల్లను మంజూరు చేయాలని ఆమె అన్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస శర్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయా, వల్లంపట్ల ప్రవీణ్, శెట్టిపాలెం పిఎసిఎస్ డైరెక్టర్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, ఎం. ప్రభాకర్రెడ్డి, ఓబీసీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ నాగవల్లి కృష్ణ, ఐ ఎన్ టి యు సి మండల ప్రెసిడెంట్ రమణాచారి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దైదగిరి,మాతంగి చంటి, పల్లా అశోక్, పెదమాం చంటి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, పళ్ళ వెంకన్న, కిరణ్ కుమార్ రెడ్డి, బుర్రి వెంకట్ రెడ్డి, చక్కని సత్యం, రావులపెంట మాజీ సర్పంచ్ శీలం శీను, భారీ పాండు, పేరపాక సతీష్, గంట కృష్ణ, ఉత్తర్ల సూరి, మైనార్టీ సెల్ నాయకులు సోహెల్, హన్ను, నవీద్,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చని ఆవరణ కోసం –పసిడి పచ్చని తెలంగాణ రాష్ట్రం కోసం మొక్కలు విరివిగా నాటాలి:కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు



**కోదాడ,ఆగష్టు 26మనం న్యూస్:** నేడు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కూచిపూడి గ్రామంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.అనంతరం వీరు మాట్లాడుతూ రాష్ట్రం లో 33శాతం పచ్చదనం పెంచడమే లక్ష్యంగా,అంతరించి పోతున్న అడవులకు పునర్జీవం పోయడమే లక్ష్యంగా కోట్లాది మొక్కలు ప్రాణంపోసుకున్నాయ్ రోడ్లకు ఇరువైపులా,ప్రభుత్వ స్థలాలు, పల్లె, పట్టణ, బృహత్ ప్రకృతి వనాలు,అర్బన్ పార్కులలో పెద్దఎత్తున నాటిన మొక్కలు పచ్చదనంతో కొంగొత్త అందాలను సాక్షాత్కరింపజేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య, బిల్ కలెక్టర్ పసుపులేటి ముత్తయ్య,శెట్టి రామానాయుడు,షేక్ ఖాసింసాహెబ్,షేక్ లతీఫ్,ఆశా వర్కర్స్,ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలి

**కోదాడ,ఆగష్టు 26 మనం న్యూస్:** ప్రతి పౌరుడు దేశం పట్ల గౌరవంతో,భారతదేశాన్ని అభివృద్ధి గల దేశంగా తయారు చేసుకుంటూ,భారతదేశ సాంప్రదాయాలను కాపాడుతూ దేశ సమైక్యత,సమగ్రతను కాపాడుకోవాలని కేఆర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాసరావు,రేడియో గురు 90.4 ఎఫ్ఎం ( కమ్యూనిటీ రేడియో) ఫౌండర్ బాదే రాము,ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో రేడియో గురు 90.4 ఎఫ్ఎం.కెఆర్ఆర్ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో "నా భూమి- నా దేశం" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, కమ్యూనిటీ రేడియో అసోసియేషన్ ఆఫ్ ఇండియా సారథ్యంలో స్థానిక రేడియో గురు 90.4 ఎఫ్ఎం. ( కమ్యూనిటీ రేడియో) ఆధ్వర్యంలో ఈ ప్రాంత ప్రజలందరూ దేశం పట్ల, భారత సైనికుల పట్ల, మన దేశ జెండా పట్ల గౌరవంగా ప్రవర్తించుకోవాలని, ప్రతి పౌరుడు బాధ్యతలను తెలుసుకొని ప్రవర్తించాలని కోరారు. దేశాన్ని రక్షించే ప్రతి ఒక్కరిని ఈ దేశ పౌరులు గౌరవించాలని, 2047 వరకు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆజాద్కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మేరీ మిట్టి మేరా దేశ్ ( నా భూమి - నా దేశం ) కార్యక్రమం ద్వారా దేశ ప్రజలందరూ తమ జాతి గౌరవాన్ని పెంపొందించుకోవడం ప్రతిన బూనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేడియో గురు వ్యాఖ్యాతలు కోట రాము,హసీనా,కెఆర్ఆర్ కళాశాల అధ్యాపకులు జి శ్రీనివాస్,లక్ష్మీనారాయణ,ఆర్ గురువయ్య ,వాసు,ప్రభాకర్ రెడ్డి,యాదగిరి,బల భీమారావు,రాజేష్ శర్మ,పి సైదులు ,గోపికృష్ణ, సుజాత,చంద్రశేఖర్,జ్యోతి,మమత కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## ఘనంగా కంఠమహేశ్వర బోనాలు



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు26(మనం న్యూస్) ::** మండల పరిధిలోని దంతూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సిద్దగోని అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఉడుతల బాలరాజ్ గౌడ్, పందుల సత్తయ్య గౌడ్, ఉడుతుల అంజయ్య గౌడ్, సిద్దగోని మల్లయ్య గౌడ్, కొత్త బాలకిషన్ గౌడ్, సిద్దగోని సైదులు గౌడ్, వార్డు సభ్యులు లింగస్వామి గౌడ్, ఎర్ర లావణ్య నరసింహా గౌడ్, అశోక్ గౌడ్, పోట్ట సైదులు గౌడ్,మద్దెల కుమార్ గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గం నాకు రెండో కన్ను లాంటిది

## – ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**చిట్యాల, ఆగస్ట్ 26(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజకవర్గం నాకు రెండో కన్ను లాంటిది అని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెళ్ళాంల గ్రామంలోకాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొన్న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు.

**ఎంపీ కోమటిరెడ్డి కామెంట్స్ :**

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఈయన, ఆయన అని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఎవరు నమ్మొద్దు. నకిరేకల్ లో ఇప్పటి వరకు ఎమ్మెల్యేలుగా పని చేసిన తాజా, మాజీ ఎమ్మెల్యే లు ఏనాడు ప్రజల సమస్యలను పట్టించుకోలే. సొంత ఆస్తులను కూడబెట్టుకోవడానికే మొగ్గు చూపారు. నకిరేకల్ లో ఇప్పటి వరకు 2014, 2018లోఎమ్మెల్యేలుగా పని చేసిన తాజా, మాజీ ఎమ్మెల్యేలు దోపిడీలకు, కబ్జాలకు పాల్పడి నియోజకవర్గంని దోచుకున్నారు. మన గౌరవం తీసినరు. నకిరేకల్ నియోజకవర్గం నాకు రెండో కన్ను లాంటిది. అభివృద్ధి కోసం పార్టీ మారీనా అనేటోడు 300కోట్లు తెచ్చి బ్రాహ్మణ వెళ్ళాంల ప్రాజెక్టు పూర్తి చెయ్యలేక పోయాడు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించేంతవరకు పూర్తి సమయం కేటాయిస్తా. కాంగ్రెస్ పార్టీ నుండి లింగయ్యను రెండుసార్లు గెలిపిస్తే నట్టెట్లో ముంచి వెళ్లిపోయాడని కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించాడని ఆయన అన్నారు. అభివృద్ధి కోసం అంటూ టిఆర్ఎస్ లోకి వెళ్లి పెద్ద ఫామ్ హౌస్ కట్టాడని భూ కబ్జాలకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు.నిన్న మొన్నటి వరకు టికెట్ కోసం ఎదురుచూసి నేడు పార్టీ మారుదామని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం చూస్తున్నాడు.సోమవారం నిర్వహించే సమావేశంలో కార్యకర్తల అభిప్రాయం మేరకే అభ్యర్థిని సెలెక్ట్ చేసి అధిష్టానం ప్రకటిస్తుంది. నేను గెలిపిస్తే నకిరేకల్ ఎమ్మెల్యే పార్టీ మారాడు.కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరిని పెట్టాలనే ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. మండలాల వారిగా నేతలు, కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుందాం. నకిరేకల్ లో నేనే నాయకుడిని ఎవరో పార్టీలో చేరతారు, ఇంకెవరో అభ్యర్థి అనే ప్రచారాన్ని నమ్మొద్దు.నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠంగా ఉంది.ఇక్కడ సరైన అభ్యర్థిని నిలబెడదాం. నేను ఎవరి పేరు ప్రతిపాదిస్తే నకిరేకల్ లో వారికే టికెట్ వస్తది నిన్నటి వరకు టికెట్ వస్తుందని చెప్పుకుంటూ వీరేశం తిరిగారు.టికెట్



రాదని తెలిస్తే కేసీఆర్ ఫోటో పక్కన పడేసి కాంగ్రెస్ అంటున్నాడు. చంద్రబాబు గతంలో ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో మహిళలను ప్రలోభాలకు గురిచేశాడు.అయినా జగన్ మోహన్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఇక్కడ కూడా అవుటర్ లీజు,వైన్ షాపుల్లో వచ్చిన డబ్బుల్ని ఎన్నికల కోసం వాడుతున్నారు.అయినా ప్రజలు నమ్మరు.కాంగ్రెస్సే విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి అని అన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు కార్యక్రమంలో పాల్గొన్న నోముల భగత్

**నాగార్జునసాగర్ ఆగస్టు 26 మనం న్యూస్ ):** నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి టికెట్ దక్కించుకున్న తరువాత శనివారం మొదటిసారి ఎమ్మెల్యే నోముల భగత్ నాగార్జునసాగర్ పర్యటించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో, మున్సిపాలిటీలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కోటి మొక్కలు నాటే కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అందులో భాగంగా నాగార్జునసాగర్ లో మూడు నుంచి ఐదు ఎకరాలలో పెద్ద ఎత్తున అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సమ్మక్క సారక్క ప్రాంతంలో ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. గ్రీన్సెస్ ద్వారా కెసిఆర్ ఇచ్చిన మాట మేరకు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు అదేవిధంగా నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో భాగంగా రజకులకు 2 కోట్ల రూపాయలతో మోడ్రన్ ధోబి ఘాట్ బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని. ఇది కాకుండా మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 20 కోట్ల కు అదనంగా మరో 10 కోట్ల తో రోడ్డు మోడిఫికేషన్ కొరకు పైలాన్ పిల్లర్ నుంచి జెన్కో గెస్ట్ హౌస్ వరకు అత్యంత సుందరంగా 60 ఫీట్ల రోడ్డును ప్రారంభించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 45కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి 24 గంటలు నీళ్లు వచ్చే విధంగా అమృత ధార స్కీమును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ పనులన్నీ పూర్తి కావడానికి దాదాపు 6 నెలల సమయం పడుతుందని అన్నారు గతంలో జానారెడ్డి దశాబ్దాలు గా ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగినా నాగార్జునసాగర్ లో కనీస అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా కనీసం గ్రామపంచాయతీ గా కూడా చేయలేని దుస్థితిలో నాగార్జునసాగర్ ఉందని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత నాగార్జునసాగర్ మున్సిపాలిటీగా చేయటం, వెంటనే అనేక అభివృద్ధికార్యక్రమాలతో నాగార్జునసాగ ర్ ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. కెసిఆర్ అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే కేసీఆర్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరలా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉంటేనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు నాగార్జునసాగర్ ఎఫ్ డి ఓ సర్వేశ్వరరావు బీసీ జూనియర్ కళాశాల మరియు హై స్కూల్ ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఫారెస్ట్ రేంజర్ ఫారెస్ట్ అధికారులు మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణబ్రహ్మ రెడ్డి, పట్టణ కార్యదర్శి భూషిరాజుల కృష్ణయ్య, పట్టణ సీఐ బీసన్న, ఎస్సై సంపత్ గౌడ్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# హరితహారం ఒక మహోన్నత కార్యక్రమం ..!

## ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ ఆగష్టు 26 (మనం న్యూస్) :** సీఎం కెసిఆర్ సారథ్యంలో నిరంతరాయంగా గత ఎనిమిదేండ్లుగా కొనసాగుతున్న హరితహారం ఒక మహోన్నత కార్యక్రమమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు అన్నారు. శనివారం నాడు మిర్యాలగూడలో స్వతంత్ర భారత వజ్రోత్సవలు ముగింపు సందర్భంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 6 వ వార్డు ఇందిరమ్మకాలనీ నందు ఏర్పాటు చేసిన హరితహార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ , స్థానిక వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావుతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది అని ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం, పచ్చదనం ఘనంగా పెరిగింది, తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి



కేసీఆర్ గారికి దక్కిందని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించింది, అని అన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, పలు విభాగాల వార్డ్ అధ్యక్షులు, మహిళలు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# సద్గురు శ్రీ మధుసూదన్ సాయి జన్మదిన సందర్బంగా చీరల పంపిణీ



**అడవిదేవులపల్లి, ఆగస్టు 26, (మనం న్యూస్ ) :** సద్గురు శ్రీ మధుసూదన్ సాయి జన్మదిన పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శ్రీ మధుసూదన్ సాయి ట్రస్టు నుండి పంపిణీ చేయబడిన చీరలనుశనివారం మధ్యాహ్నం భోజనం వంట చేసే కార్మికులకు పల్లి పట్టీలను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశినారు... దాతలు మరియు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి పేద అణగారిన విద్యార్థిని విద్యార్థులు అభ్యసిస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయవలసిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు మరియు పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం చే అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ ఇంకా మరికొన్ని సౌకర్యాలను దాతల సహకారంతో సమకూర్చుకొని విద్యార్థిని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.... ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం చే ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు రెండు జతల ఏకరుపు దుస్తులు, మధ్యాహ్నము భోజనం, మరియు వారానికి మూడు ఉడకబెట్టిన గుడ్లతో పాటు మూడు రోజులు రాగిజావను అందించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా దాతల సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు జామెట్రీ బాక్సులు స్టేషనరీ మరియు ప్లేటు గ్లాసులు అందజేయడం ఎంతో శుభసూచకంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం గోపి రమాదేవి విజయలక్ష్మి లక్ష్మీ ప్రసన్న కృష్ణయ్య వీరేష్ ఏసు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్: ఆగష్టు26, (మనం న్యూస్) :** రాయరావుపేట గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన రొంపి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు, బీజేపీ నాయకుడు నాయకుడు నాశబోయిన సాయి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన వంతు సహాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొర్ర వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు యర్కల శివ గౌడ్, నాయకులు యర్కల సాయి గౌడ్, శేఖర్ గౌడ్, కోటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

**అడవిదేవులపల్లి, ఆగస్టు 26, (మనం న్యూస్ ) :** మొక్కల సంరక్షణ అందరి



బాధ్యతఅని బంగారుకుంటతండా సర్పంచ్ కుర్ర సుజాత అన్నారు. శనివారం మండల పరిధిలోని బంగారికుంట తండా గ్రామపంచాయతీలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినారు.ఈ కార్యక్రమంలో మొల్కచర్ల ఎంపిటిసి కాంతి కృష్ణకాంత్,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, రవి,శ్రీను, రంగ స్వామి బోడియ,బాల వీ పి,పంచాయతీ సెక్రెటరీ రవి, సింగ్,హరీ, ముని, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీపైనే మొదటి సంతకం

**– భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి – ఎంపీ సమక్షంలో వెలుగుపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరిక**



**నల్గొండ– ఆగస్టు 26 (మనం ప్రతినిధి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రెండు లక్షల రుణమాఫీపైనే మొదటి సంతకం పెడతామని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినయిర్ భువనగిరి,ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్గొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన 200 మంది ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ కోమటిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎవరు సీఎంగా ఉన్న తాను కీలకంగా వ్యవహరిస్తూ రుణమాఫీ చేయిస్తానని స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్ గతంలో నల్లగొండను దత్తత తీసుకుంటానని చెప్పి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు.నల్గొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్దే తప్ప ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పి మోసం చేస్తుందని ధ్వజమెత్తారు.తాను సబ్ స్టేషన్ లోకి వెళ్లి పరిశీలించగా ఎక్కడా కూడా 24 గంటలు విద్యుత్ సరఫరా కావడం లేదని అన్నారు.దీంతో ప్రభుత్వం వెంటనే రెండు మూడు రోజులపాటు 24 గంటల విద్యుత్ సరఫరా చేసిందని అన్నారు.ప్రస్తుతం ఎక్కడ కూడా 14 గంటల కన్నా ఎక్కువ విద్యుత్ సరఫరా కావడం లేదన్నారు.దత్తత తీసుకున్న నల్లగొండలో ఎలాంటి డబల్ బెడ్రూంలు ఇంతవరకు పేదలకు పంపిణీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి వంద నుంచి రెండు వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో నల్గొండను కూడా అదే విధంగా అభివృద్ధి చేయాల్సి ఉండగా, సీఎం కేసీఆర్ నల్లగొండ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. గజ్వేల్ లో 25 వేల డబల్ బెడ్ రూమ్ లను నిర్మించి నల్లగొండలో ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు,ఎన్నికలు వస్తున్నాయని ప్రభుత్వ రాష్ట్రంలో భూములు అమ్మడంతో పాటు వైన్ షాపులకు ముందస్తుగానే టెండర్లు వేసి వచ్చిన డబ్బులను సీఎం కేసీఆర్ తమ ఖాతాలో జమ చేసుకున్నాడని ఆరోపించారు.నల్లగొండలో ఒక్క ప్రధాన రోడ్డును వేసి అభివృద్ధి జరిగిందని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు.ఈ విధంగా ప్రజలను మోసం చేసి వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారని ప్రశ్నించారు.గత 20 సంవత్సరాలుగా తాను ఎమ్మెల్యేగా,మంత్రిగా పేదల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, వ్యక్తిగతం కూడా సహాయ సహకారాలు అందించానని అన్నారు. వచ్చే ఎన్నికలలో తనను నల్గొండ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ 50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని పచ్చి అబద్ధాలు ఆడాడని విమర్శించారు. నాగార్జునసాగర్ డ్యాం కట్టింది, సాగర్ కాలువలు, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టులతో పాటు ఎన్నో అభివృద్ధి పనులను చేసిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మోసాలను మరోసారి నమ్మవద్దని సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 కు 12 సీట్లను గెలుచుకుంటామని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రెండుసార్లు అధికారం కట్టబెట్టిన ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈసారి ప్రజలు గెలిపించాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వెలుగుపల్లి మాజీ సర్పంచ్ జూలకంటి వెంకట్ రెడ్డి, నాయకులు చెల్ల పద్మా రెడ్డి, బ్రహ్మాచారి, చెలక సైదిరెడ్డి, ఎం. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్టిఫైడ్ రైస్తో బలవర్ధకమైన పోషకాలు ..!

**– ఎఫ్సీఐ పనితీరు ప్రజలకు తెలిసే విధంగా ప్రత్యేక చర్యలు ..!**
**– మిర్యాలగూడ ఎఫ్సీఐ నుంచి ఏడు రాష్ట్రాలకు బియ్యం సరఫరా ..!**
**– ఈ నెల 26వ తేదీ వరకు 1.55 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ సేకరణ**
**–మిర్యాలగూడ ఎఫ్సీఐ మేనేజర్లు సుకేష్ , రమేష్**




**మిర్యాలగూడ ఆగష్టు 26 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం , ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ 12, ఐరన్, ఇతర పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ రైస్ను పేద ప్రజలకు అందిస్తోందని మిర్యాలగూడ ఎఫ్సీఐ మేనేజర్లు సుకేష్,రమేష్ అన్నారు. శనివారం స్థానిక ఎఫ్సీఐలోని బఫర్ స్టోరేజీ కాంప్లెక్స్ డివిజనల్ ఆఫీస్లో ఎఫ్సీఐ సంస్థ బియ్యం సేకరణ, స్టోరేజీ, తరలింపు చర్యలపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మిర్యాలగూడ ఎఫ్సీఐ డిపోలో 94,191 మెట్రిక్ టన్నుల రైస్ స్టోర్ చేసే కెపాసిటీ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖరీఫ్,రబీ సీజన్లు కలిపి 1.55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించినట్లు చెప్పారు. ఇక్కడి డిపో నుంచి కర్నాటక,తమిళనాడు, కేరళ , బీహార్, మహారాష్ట్ర, జార?ండ్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు ఈ ఏడాది 90 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రవాణా చేసినట్లు తెలిపారు. ఎఫ్సీఐ సంస్థలో క్వాలిటీ టీం, ఇతర టెక్నిషియన్లు బియ్యం క్వాలిటీ ప్రమాణాలను మెయింటెన్ చేస్తూ పేద ప్రజలకు అందిస్తుంద్రన్నారు. క్వాలిటీ కంట్రోల్ టీం ఆఫీసర్లు 15 రోజులకు ఒకసారి బియ్యం నాణ్యతను పరిశీలిస్తారని చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు 1.55 లక్షల ఫోర్టిఫైడ్ రైస్ సేకరించినట్లు తెలిపారు. హై సెక్యూరిటీతో ఇతర రాష్ట్రాలకు బియ్యం రవాణా చేస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ సమయంలోనూ ఎఫ్సీఐ సంస్థ పేద ప్రజలకు క్వాలిటీ రైస్ అందజేసిందన్నారు. బియ్యం లభ్యమయ్యే రాష్ట్రాల నుంచి సేకరించి అవసరమున్న రాష్ట్రాలకు తరలించే లక్ష్యంతో ఎఫ్సీఐ పనిచేస్తోందన్నారు. డిపో ఆన్లైన్ సిస్థం అమలు కారణంగా ఎఫ్సీఐ పనితీరు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయబడుతుందన్నారు. సూక్ష్మ పోషక లోపాలను తొలగించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎఫ్సీఐ క్వాలిటీ మేనేజర్లు శేఖర్ బాబు, దిలీప్ తదితరులున్నారు.

# స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ హరితహారం కార్యక్రమం



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 26 (మనం న్యూస్):**ఆత్మకూరు(ఎం) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వతంత్ర భారతదేశ వజ్రోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన కోటి మొక్కల హరితహారం కార్యక్రమంలో సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, ఉపసర్పంచ్ ఎర్ర శోభ వెంకట్ రెడ్డి, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గంధ మల్ల హరీష్, వార్డు సభ్యులు ఎల్లబోయిన శ్రీశైలం ముదిరాజ్, ఇంద్రాల రాజయ్య, జక్కువాణి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర నర్సిరెడ్డి,గౌడ సంఘం అధ్యక్షుడు మక్తాల నర్సయ్య గౌడ్, ఇంద్రాల భగవంతు, ఆశా కార్యకర్తఇంద్రాల సుశిల, మరియు గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు

**కనీస వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్ల డిమాండ్–**



**అడవిదేవులపల్లి :ఆగస్టు 26, (మనం న్యూస్ ):** ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీసవేతం అమలు చేయాలని అడవిదేవులపల్లి కేంద్రం లో నిరసన తెలిపారు. మండల.కేంద్రం.పరిధిలోని.స్థానిక.తహసిల్దార్. కార్యాలయం. ఎదుట శనివారం నాడు ఆశవర్కర్లు.చేరుకుని నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం పారితోషికం ఇవ్వకుండా ఆశ వర్కర్లతో అదనపు పనులు చేయించుకుంటుందన్నారు. అత్యవసర సమయాల్లో వెళ్లలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నామన్నారు. తమపై పనిభారం తగ్గించాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, పెండింగ్ బకాయిలు, ప్రసూతి సెలవుల సర్క్యూలర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని . తాసిల్దార్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో. కళావతి సావిత్రి కమల ఉషారాణి జానకమ్మ సాలి పద్మ నాగలక్ష్మి రోజా బాయ్ పద్మ నాగమణి చంద్రకళ నాగలక్ష్మి సుజాత భాగ్యమ్మ జయమ్మ మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం ..!

**– ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ ఆగష్టు 26 (మనం న్యూస్) :**

మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు, రాంచంద్రగూడెం వై జంక్షన్, ఈదులగూడ చౌరస్తా వద్ద మరో మూడు చోట్ల టీయూఎఫ్ ఐడీసీ నిధులు రూ.6 కోట్లతో ఆర్చిల నిర్మాణం సహా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్, ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందరావుతో కలసి శంకుస్థాపన చేశారు. మిర్యాలగూడ మండలం దుబ్బతండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన జీపీ భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. పనులను క్వాలిటీ గా పూర్తి చేయాలని కోరారు. అనంతం హరిత హారం కింద కోటి మొక్కల వృక్షార్చనలో భాగంగా స్థానిక 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో పలు చోట్ల మొక్కలను నాటారు. మొక్కలు పర్యావరణ రక్షణకు దోహదం చేస్తాయన్నారు. నాటడంతో పాటు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్, ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు భోగవెల్లి వెంకటరమణచౌదరి, మండల నాయకులు పెరుమాళ్లు, బారెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల అభివృద్ధి కోసమే బీసీ బంధు

## -చేతి వృత్తి దారులను ఆదుకునే0దుకే లక్ష సాయం
## -శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**అడవిదేవులపల్లి, ఆగస్టు 26, (మనం న్యూస్ ):** దేశంలో ఎక్కడ లేని విదంగా మన రాష్ట్రము లో కులవృత్తుల అభివృద్ధి కోసం ఎలాంటి హామీ లేకుండా వంద శాతం రాయితీతో లక్ష రూపాయలు అందిస్తున్న సీఎం కెసిఆర్ బీసీ బంధు పథకానికి శ్రీకారం చుట్టారనిశాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని రామచంద్రగూడెంలోని గార్డెన్స్ నందు అడవిదేవులపల్లి మండలం వ్యాప్తంగా 17 మందికి బీ.సీ బంధు ద్వారా మంజూరైన కుల వృత్తిదారులకు ఒక లక్ష రూపాయల చొప్పున మొత్తం పదిహేడు లక్షల రూపాయల విలువ గల చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ బాలాజీ నాయక్, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కూరాకుల గోపీ, మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున తో కలిసి స్థానిక శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయడం లేదన్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి అండగా నిలిచి, ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. బీసీ బంధు పథకం నిరంతర ప్రక్రియ అని ,కళ్యాణ లక్ష్మీ పథకంలాగా బీసి బంధు నిరంతరం కొనసాగుతుందని అన్నారు.దీనితో దశల వారిగా ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వంలక్ష సాయం అందజేస్తున్నదని దీనికి భరోసా ఇస్తున్నానని అన్నారు .ప్రస్తుతం బీసీ బంధు రాని అర్హులైన లబ్ధిదారులు నీరాశచెందవద్దని వారికి కూడా దశల వారీగా బీసీ బంధు చెక్కలు అందజేస్తామని వారిని ఉద్దేశించి తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కులవృత్తులపై ఆధారపడిన వారిని ఆదుకోవాలన్న ఆలోచనతోబీసీ బందు పథకాని ప్రవేశ పెట్టి సీఎం కేసీఆర్ రూ.లక్ష ఆర్థికసాయం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడ లేనివిధముగా దళిత బంధు, బీసీ బంధు,రైతు బంధు, రైతు బీమా,రుణ మాఫీ వంటి పథకాలు సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టారని అన్నారు.పుట్టిన బిడ్డ దగ్గర నుండి పెరిగి పెద్దయి ప్రయోజకులు అయ్యే వరకు కూడా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నది తెలంగాణ మాత్రమేనన్నారు .ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ సీఎం అయితేనే రైతు బంధు, రైతు భీమా ,బిసి బంధు , 24 గంటల ఉచిత కరెంట్ పథకాలు అమలు అవుతాయని అన్నారు .ప్రతిపక్షాలు చెప్పే మాయ మాటలకు మోసపోయి వారి చేతికి అధికారం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలు అవుతుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీనే మళ్ళీ ఆదరించాలని అప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో , తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారు, రైతు బంధు సమితి జిల్లా అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, %ఱ.జ.వీ.ా% జిల్లా వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణ రెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చైర్మన్ చిట్టిబాబు, ఆర్.డి.ఓ చెన్నయ్య, జడ్పీటీసీ అంగోతు లలిత హతిరాం, ఇరుగు మంగమ్మ-వెంకటయ్య, కుర్ర సేవ్యాఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి, పోకల శ్రీవిద్య-రాజు, ధీరావత్ నందిని రవితేజ, ధనవత్ బాలాజీ నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, నాయకులు యం.డి యూసుఫ్, షైక్ మదార్ బాబా. అన్న భీమోజు నాగార్జున చారి, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మార్కెట్ డైరెక్టర్లు వేలిశెట్టి రామకృష్ణ, పత్తిపాటి నవాబ్, కట్టా మల్లేష్ గౌడ్, చలికంటి యాదగిరి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదులు యాదవ్, %ఱజజదీ% డైరెక్టర్ బంటు శ్రీనివాస్, జిల్లా బి.సి సంక్షేమశాఖ అధికారులు, %వీూఱూ%లు, పట్టణ కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జీలు, వార్డ్ అద్యక్షులు, గ్రామ సర్పంచ్లు, ఎం.పీ.టీ.సీలు, ఉప సర్పంచ్లు, గ్రామ పార్టీ అద్యక్షులు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..

## సంక్షేమం , అభివృద్ధికి బీఆర్ఎస్ సర్కార్ కేరాఫ్ ..!
### - సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో నంబర్ వన్..!
### - శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 26 (మనం న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత నుంచి , సీఎంగా పాలన బాధ్యతలను చేపట్టిన కేసీఆర్ , బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధికి కేరాఫ్గా మారిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్వీ గార్డెన్స్లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధికి చెందిన 300 మంది బీసీ బంధు లబ్ధిదారులకు చెక్కులను రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావుతో కలిసి అందజేసింద్రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు బంధు, 24 గంటల ఫ్రీ కరెంట్, రైతు భీమా, సహా కల్యాణ లక్ష్మీ, ఆసరా పెన్షన్లు, ఇతర పథకాలు పేద వర్గాలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ , రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు , సాధినేని శ్రీనివాసరావు , పిన్నబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోస్టన్ ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం
### పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
#### -కళాశాల ప్రిన్సిపాల్ పాశం అలివేలుజనార్ధన్



**భువనగిరి, ఆగస్టు 26 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బోస్టన్ ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు మరియు ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు బోస్టన్ ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాశం అలివేలుజనార్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఎలక్ట్రిషన్ మరియు పిట్టర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మరియు గ్రామీణ పట్టణాలలో పదవ తరగతి లో మరియు ఆ పైన ఉత్తీర్ణులైన విద్యార్థులు మా కళాశాలను సంప్రదించాలని వివరాల కోసం 7013210945, 8520858005 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని వారు తెలిపారు. అలాగే ఈ సంవత్సరంలో పదో తరగతి రెగ్యులర్గా మరియు సప్లమెంటరీలో పాస్ అయిన విద్యార్థులకు స్కాలర్షిప్ అవకాశం ఉన్న వాళ్ళకు ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. అలాగే మా కళాశాల పరిసర ప్రాంతంలో హాస్టల్ వసతులు కూడా ఉన్నాయని అలాగే మా కళాశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అప్రెంటిస్షిప్ మేళా మరియు జాబ్ మేళా నిర్వహించి అప్రెంటిస్షిప్ మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ పాశం.అలివేలుజనార్ధన్ తెలిపారు.

## కుర్మేడ్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీలకు భోజన వసతి



**చింతపల్లి, ఆగస్టు 26 (మనం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మేడ్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో వెంకటేశ్వరనగం "(ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గర్భిణీలకు ఐసిడిఎస్ నిర్వహణలో భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల క్లస్టర్ వైద్యాధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. గర్భిణీలకు సక్రమంగా పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉంటారన్నారు. తమ పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులనుంచి సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ దురేశ , బక్కమ్మ వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తొంట సత్యనారాయణ



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 26 (మనం న్యూస్):** రెవిన్యూ గెస్ట్ హౌస్ హన్మకొండలో శనివారం జరిగిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ-విస్తృత స్థాయి సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తొంట సత్యనారాయణను ఎన్ను కోవడం జరిగింది. సుదీర్ఘ కాలంగా విద్యా రంగ బలోపేతానికి కృషి చేస్తూ,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘ పక్షాన అగ్ర భాగాన నిలబడి విశేష సేవలు అందించి నందుకు గాను జాతీయ నాయకత్వం గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికున్నందు కు గానూ జిల్లా, రాష్ట్ర బాధ్యులతో పాటు, సంఘం జాతీయ మరియు వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ములు బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని దానితో పాటుప్ పి.ఆర్.సి.గడువు పూర్తయినందున 40 % ఐ.ఆర్.ప్రకటించి, నూతన పి.ఆర్.సి.కమిటి ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్ల రిజర్వేషన్ కు అడ్డంకి గా యున్న అడక్వసీ పదాన్ని తొలగించాలని, దానితో పాటు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత విద్యకు సంబంధించిన జి.ఓ.342 ను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని తెలిపారు.

## ఆమ్లెట్ కోమటిగూడెంలో భారీ కొండా చిలువ



**త్రిపురారం, ఆగస్టు 26 మనం న్యూస్** :కంపసాగర్ గ్రామపంచాయతీ ఆమ్లెట్ కోమటిగూడెంలో భారీ కొండా చేలువ 12 అడుగులలి కొండచిలువ గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కాలువ పక్కన చెట్లు చేదారం చేరడం వల్ల అందులో పాములు చేరుతున్నాయి. గ్రామ సర్పంచి ఇప్పుడైనా చెట్లు లేకుండా తీసేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి మేఘరెడ్డి



**మోత్కూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో బాగంగా శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని రాజన్న గూడెంలో, మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘ రెడ్డి కమిషనర్ బి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# పండుగల కోటి వృక్షార్చనః మంత్రి

**సూర్యాపేట ఆగస్టు 26 మనం ప్రతినిధిః** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం జిల్లాకేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో కోమటికుంట వార్డు నెంబర్ 2లో దశాబ్ధి వనంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శ్రీకారం చూట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో కలిసి 5వేల మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..... జిల్లాలో 4.50లక్షల లక్ష్యం కాగా మండలాల వారిగా ఉద్యమంలా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా సిఎం కేసిఆర్ హరితహరం చేపట్టారని దీనివలనే వాతవరణ సమతుల్యత ఏర్పడిందని సకాలంలో వర్షాలు పడి పంటలతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. చుక్క నీరులేని పరిస్థితి నుండి ఇక చాలు నీరు అనే స్థాయికి వచ్చామంటే ఇదంతా ముఖ్యమంత్రి వలనేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగిందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడాలని సూచించారు. ఆయన వెంట ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకట నారాయణగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, స్వరూప, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డిఎస్పీ నాగభూషణం, కమీషనర్ రామాంజులరెడ్డి, ఉద్యోగులు తదితరులు పాల్గోన్నారు.

ఆత్మకూర్ఎస్‌లో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని స్థానిక ఎంపిపి మర్ల స్వర్ణలత చేపట్టి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్సూర్‌నాయక్, సర్పంచ్ వీరరెడ్డి, ఎపిఓ ఈశ్వర్, విజయ్, సుధాకర్, తదితరులు పాల్గోన్నారు.

నడిగుడెంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపులో భాగంగా మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో స్థానిక ఎంపిపి యాతాకుల జ్యోతి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంటివెంకట్‌రెడ్డి, ఎంపిఓ లింగారెడ్డి, ఎపిఓ నగేష్, సిబ్బంది ఉమ్లా నాయక్, స్వరూప, అంగన్‌వాడి, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

తిరుమలగిరి పట్టణంలోని ఒకటవ వార్డులో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ శనివారం వజ్రోత్సవాల ముగింపులో భాగంగా కోటి వృక్షార్చనలో సందర్భంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతురాజు రజిని, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్ శ్రీలత, అనసూర్య, ప్రియలత తదితరులు పాల్గోన్నారు.







## బీర్ల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ పాదయాత్ర



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 26 (మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరియు ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలన్న గెలుపు కోసం వేములకొండ లక్ష్మీ నరసింహ స్వామిని మొక్కుకొని వేములకొండ గుట్ట నుండి యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామీ ఆశీర్వాదం కోసం లింగరాజు పల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మెట్టు సంతోష్ రెడ్డి, అంబోజు వెంకన్న, ఉపేందర్, ఇంజమూరి సాయికృష్ణ, ఇర్రి సురేష్, అంబోజు నవీన్, బొంగు ప్రశాంత్, మేకల మహేష్ రెడ్డి, కావటి మదు, ఎర్ర మనీష్, కావటి మహేందర్, కన్నేబోయిన దిలీప్, లకు ఘనంగా మండల ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, కందడి దశరథ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హనుమంతు గౌడ్, బాశబోయిన పాపయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏనూతల నగేష్, ఎద్దు వెంకటేశ్వర్లు,మాజీ దేవస్థాన చైర్మన్ దొంతరబోయిన భాస్కర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు దిగోజు భరత్ తదితరులు స్వాగతం పలికారు.

## గణపురం గ్రామం లో కోటి వృక్షార్చన కార్యక్రమం




**పెద్ద అడిశర్లపల్లి ఆగష్టు 26(మనం న్యూస్) :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కోటి వృక్షార్చన,హరితహార కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహొన్నత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది అని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం,గ్రీనరి శాతం ఘనంగా పెరిగింది, తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కిందని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించింది,దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ శ్రీ వంగాల ప్రతాపరెడ్డి మరియు పి.ఎ.సిఎస్ చైర్మన్ ఎల్గూరి వల్లప్ రెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, ఎంపీడీవో మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచి పావని పరమేష్,ఎంపీటీసీ మైనం సంధ్యా జానయ్య,మాజీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, ఏపీవో శ్రీనివాసులు,టి.ఏ రవికుమార్,పంచాయతీ కార్యదర్శి దీప్తి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## కోటి వృక్షఅర్చన వజ్రోత్సవాల కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్.



**మునుగోడు ఆగష్టు 26(మనం న్యూస్):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా కోటి వృక్షఅర్చన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు అధికారులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా గౌరవ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు మానవుడి మనుగడకి చెట్లు ఎంతో అవసరమని హరితహారం లో భాగంగా కోటి వృక్ష అర్చన కార్యక్రమం ఎంతో అద్భుతమైనదని తెలిపారు హరితహారం వల్ల రాష్ట్రంలో గ్రీనరీ పెరిగిందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణ కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ నిర్మల శరత్ నిర్మల శరత్ బాబు ఎంపీవో సుమలత పంచాయతీ కార్యదర్శి మురళి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ముగింపుసందర్భంగా కోటి వృక్షార్చన

**పెన్‌పహాడ్, ఆగస్టు26(మనం న్యూస్)ః** మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ కొండేటి రజినిసుధాకర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కమ్యూనిటీ హాల్ సమీపంలో మొక్కలు నాటారు. ఆనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ హారతహారం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. హరితహారం వల్ల వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కొండేటి పవన్, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, ఏకస్వామి, టీఏ అనుష, పంచాయతీ కార్యదర్శి జానయ్య, నర్సయ్య తదితరులుపాల్గొన్నారు.

**పెన్‌పహాడ్..........**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలని మండలం ప్రజాపరిషత్ అధ్యక్షులు యాతాకుల జ్యోతిమధుబాబు అన్నారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హారతహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహిచిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మంచికంటి వెంకట్‌రెడ్డి, ఎంపీవో లింగారెడ్డి, ఏపీవో నగేష్, ఈసి ఉమ్లానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప, అంగన్‌వాడీ మరియు ఆశాకార్యకర్తలు, ఉపాధిహామీ కూలీలు





తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో............**

హరితహారంలో ప్రతిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. శనివారం కుంచమర్తి, అర్వపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది సంపద వనం కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేరువేరుగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్నారు. సకాంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సతోషంగా ఉంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు బైరబోయిన సునితరామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, పంచాయతీ కార్యదర్శులు మాగి నాగయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా శతకం ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలి

**మనం మోత్కూర్ :** మోత్కూరులో స్థానిక ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సహజ కవి మెరుగు మల్లేశం ఆధ్వర్యంలో తెలుగు భాషా శతకం ఆవిష్కరణ సభ జరగనుందని ప్రజాభారతి అధ్యక్ష కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు గుమిడేల్లి వెంకన్న శనివారం విలేకర్లకు తెలిపారు ఈ సభకు ముఖ్యఅతిథిగా జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ విశిష్ట అతిథులుగా డాక్టర్ కోడెల విఠలాచార్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య బండారు జయశ్రీ కవులు జన్వాడ రామస్వామి తండు కృష్ణ కౌండిన్య స్థానిక పుర అధ్యక్షురాలు తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు హాజరు కానున్నారని ఈ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజా భారతి ప్రతినిధులు జీ వెంకటేశ్వర్లు, బయ్యని వెంకటేశ్వర్లు, టి ఉప్పలయ్య టీమ్ మనోహరా చారి, గౌరవ సలహాదారు ఎస్ ఎన్ చారి, మెరుగు మల్లేశం, మర్రి జయశ్రీ, బి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# హరిత విప్లవానికి నాంది తెలంగాణ రాష్ట్రం

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**– కోటి వృక్షార్చనలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సైదిరెడ్డి**



**హుజూర్‌నగర్,ఆగస్టు26,మనంన్యూస్:** హరిత విప్లవానికి తెలంగాణ రాష్ట్రం నాందిగా మారిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలోని నిర్వహించిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని నాయకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏకదాటిగా 8సంవత్సరాలుగా హరితహార కార్యక్రమం చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటామన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడి భవిష్యత్తు తరాలకు పర్యావరణ రహిత సమాజాన్ని అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె పచ్చదనంగా హరితవనాలుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటేశ్వర్లు, అటవిశాఖ అధికారి గౌతమ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, గుండా ఫణికుమారి, యరగాని గుర్వయ్య, కుంట ఉపేంద్రసైదులు, అమరబోయిన సతీష్, గాయత్రిభాస్కర్, మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీయర్ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు....**





పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చింతలపాలెం మండలం బీజేపీ పార్టీకి చెందిన ఎంపీటీసీ తోట సంధ్యారాణిశేషు, హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కాల్వపల్లి బ్రహ్మారెడ్డి వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వారందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**గరిడేపల్లి,ఆగస్టు26,మనంన్యూస్:** మండల పరిధిలోని గారకుంటతండాలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెన్నులు, పెన్సిల్లు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం సునీత, సర్పంచ్ బాబునాయక్, ఎస్ఎంసీ చైర్మన్ కోటయ్య, వైస్‌చైర్మన్ లక్ష్మి, లయన్స్ క్లబ్ కోశాధికారి లింగబోయిన రామకృష్ణ, కందిబండ శ్రీనివాస్‌రావు, జిలకర రామస్వామి, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, ఉపాధ్యాయులు గోవిందు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ ఆధ్వర్యంలో హరితహారం




**పాలకీడు,ఆగస్టు26,మనంన్యూస్:** మండల పరిధిలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాతక్మంగా చేపడుతున్న హరితహార కార్యక్రమంలో భాగంగా శనివారం పరిశ్రమ సిబ్బంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రాజు, సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు, జీఎం ఎండీ. మస్తాన్‌లు మాట్లాడుతూ.... ఏప్రిల్ 2021 నుండి ఆగస్టు 2023వరకు డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ ద్వారా 35వేల మొక్కలు నాటామని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కేవలం మొక్కల వలనే సాధ్యమని ప్రతిఒక్కరూ మొక్కలునాటి వాటిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావిపహడ్ సర్పంచ్ కృష్ణారెడ్డి, అటవిశాఖ అధికారి తులస్యనాయక్, పీఎస్‌రావు, నర్సింహరెడ్డి, జగన్‌మోహన్, గోపాలకృష్ణ, ఎన్ఎస్ ప్రవీన్‌కుమార్, తిరుపతిరావు, రమణ, రమేష్, శ్రీనాథ్, వెంకటేశ్వర్లు, పరిశ్రమ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనలో డిటిఎఫ్ ముందంజ



**తిరుమలగిరి ఆగస్టు 26 మనం న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ముందంజలో ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. శనివారం పట్టణంలో డిటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పంతుళ్ల ప్రమోషన్లు, బదిలీలు వెంటనే నిర్వహించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని దీంతో పాటు పాత పిఆర్సీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించి పిఆర్‌సిపై కమిటీని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ భాస్కర్, సిద్ధిక్ పాష, ప్రభాకర్, క్రాంతికూమార్, నరేష్, వెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి నర్సింగ్ హోమ్ 29వ వార్షికోత్సవం



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 26 మనం న్యూస్:** జిల్లా గాయత్రి నర్సింగ్ హోమ్‌ను స్థాపించి 29 సంవత్సరాలు గడుస్తున్న శుభ సందర్భంగా శనివారం ఆసుపత్రి వ్యవస్థాపకుడు డా. ఊర రామ్మూర్తియాదవ్ దంపతులు స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్డులో కేక్ కట్ చేసి, నిరుపేదలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డా. రామ్మూర్తి మాట్లాడుతూ..... ఎన్నో క్లిష్టమైన కేసులను సైతం బాధితులకు భరోసా కల్పించి ప్రాణధానం చేయడం జరిగిందని, ఇది ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఎల్లప్పుడు తనను నమ్ముకుని వచ్చిన వారికి తప్పకుండా తనవంతు సహాయాన్ని అందిస్తునే ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగాని రాంబాబు, సాజిద్‌ఖాన్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో మేడి ప్రియదర్శిని ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ పర్యటన

**చిట్యాల, ఆగస్ట్ 26 (మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ 4వ వార్డులో బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని శనివారం ఉదయం పర్యటించారు. వార్డులో గడప గడప తిరుగుతూ ప్రజలను కలుస్తూ, ఏనుగు గుర్తును పరిచయ చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కోశాధికారి మునుగోటి సత్తయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు అవిరేండి ప్రశాంత్, సినియర్ నాయకులు జిట్టా నర్సింహా రాజు, అన్నమల్ల సైదులు, భీంపాక అజయ్ బి ఎస్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కేసీఆర్ హాయంలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి



**తుంగతుర్తి, ఆగస్టు26(మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ హయంలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ తెలిపారు. శనివారం తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో జడ్పీ నిధుల నుండి రూ. 5లక్షల రూపాయాలు, ఎంపీపీ నిధుల నుండి రూ. 6లక్షలు వ్యయంతో లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు డ్రైనేజీ పనుల నిర్మాణానికి ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డితో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆనంతరం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త పోలేపాకక లింగమయ్య ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి క్వింటా బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బీమ్‌సింగ్‌నాయక్, కార్యదర్శి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు తాటికొండసీతయ్య, ఉపసర్పంచ్ పోలెపాక పరమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీను, దుర్య్య, సూర్యప్రకాష్, సోమయ్య, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో మొక్కలు పెంచాలి

## - ఎంపీపీ భవాని పవన్ కుమార్, జెడ్పిటిసి సభ్యురాలు ప్రవీణ వెంకటరెడ్డి



**చింతపలి, ఆగస్టు 26 మనం న్యూస్** చరిత్రలో నిలిచేలా హరితహారం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హరిత తెలంగాణ లక్ష్యమని చింతపల్లి ఎంపీపీ కొందూరి భవాని పవన్ కుమార్‌లి నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా...నేడు చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం సందర్భంగా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. హరితహారం లో పార్టీలకు అతీతంగా పాల్గొన్నప్పుడే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందన్నారు.దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అనీ వారు.తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దండేటికార్ లలితా బాయి మోహన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ మోహన్,దండేటికార్ ప్రసాద్, వాంకుడావత్ చందర్,రమావత్ బిచ్యనాయక్,ఆరెకంటి జంగయ్య,మునుకుంట్ల నర్సింహ్మా, బిక్షం,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,యం.పి.ఓ వెంకన్న,ఏ.పి.ఓ శౌరి రెడ్డి,ఏఈఓ మధు,వార్డు సభ్యులు ,ప్రజలు పాల్గొన్నారు.

# చండూరులో 9వ విడత హరిత హారం

**చండూరు- ఆగస్టు 26 (మనం న్యూస్ ):** కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా చండూరు పురపాలక పరిధిలో మొక్కలు నాటిన చండూరు మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనది ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు,హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది. సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలుపాడిపంటలతో సంతోషంగా ఉన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందిఇదంతా సీఎం కెసిఆర్ వల్లే సాధ్యం అయింది. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7% గ్రీనరీ పెరిగింది..ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సూజాత వెంకటేష్ యాదవ్ గారు,1వ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న గారు, 6వ వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య గారు, కోఆప్షన్ సభ్యులు ఎండి ముజ్జు గారు, మున్సిపల్ కమిషనర్ గారు, మరియు మేనేజర్ గారు ఫారెస్ట్ ఆఫీసర్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## కోటి వృక్షార్చన కార్యక్రమం



**త్రిపురారం,**

**ఆగస్టు 26 మనం న్యూస్:**

త్రిపురారం మండలం కోటి వృక్షార్చన కార్యక్రమ ంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలి భాగంగా త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామం లో పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు నాటిన నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిఈ కార్యక్రమంలో కంపసాగర్ సర్పంచ్ అడివయ్య, ధూళిపాల రామచంద్రయ్య, సర్పంచులు కలగాని శ్రవణ్, రమేష్ రెడ్డి, శంకర్, దోరపల్లి రాములు, కొండలు, శివ, అధికారులు సిబ్బంది తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి



**గుండాల**, గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మద్యపురం రాజు అన్నారు శనివారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు గృహలక్ష్మి దళిత బంధు బీసీలకు మైనార్టీలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం లాంటివి గ్రామ సభల ద్వారా నిజమైన పేదలను లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను కోరారు.

## చిన్నారి ఐశ్వర్య ను ఆశీర్వదించిన కౌన్సిలర్:శిరీష మోహన్ నాయక్



**నాగార్జునసాగర్ ఆగస్టు 26 మనం న్యూస్) :** నాగార్జునసాగర్ హిల్ కాలనీ విజయవిహార్ లో అవ్వారి శ్రీనివాస్ సుజాత దంపతుల కుమార్తె చిన్నారి ఐశ్వర్య నూతన పట్టువస్త్ర అలంకరణ మహెూత్సవంలో పాల్గొని చిన్నారి ఐశ్వర్యను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించిన కౌన్సిలర్ శిరీష మొహన్ నాయక్ ఈ వేడుకలో వీరి వెంట సెయింట్ జోసెఫ్ స్కూల్ టీచర్లు పాహిమ,మల్లేశ్వరి, నాగార్జున రావు,ఫర్హీన్ మరియు వార్డు సభ్యులు నాగమణి,సీత,లక్ష్మి, నవరత్నకుమారి,మరియా,భవాని, చంద్రమ్మ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం కార్యక్రమం



**త్రిపురారం,ఆగస్టు 26 మనం న్యూస్:** మండలం మానవ సేవే మాధవ సేవలి లిఅనే మన పాండురంగారెడ్డిలి ఈరోజు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం గుంటిపెల్లి అన్నారం గ్రామంలో లినల్లగాంతుల శ్రీను వెంకటయ్య , కాలం చెల్లించడం జరిగినది. కావున బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది అదే విధంగ మన నియోజకవర్గం లో చనిపోయి ఆర్థికంగా ఇబందివున్న నిరుపేద్ద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుంది సహాయం కోసం సంప్రదించ వలసిన లికాంటాక్ట్ నెంబర్ 91103 62628, 9346534535 బుసిరెడ్డి ఫౌండేషన్ సాగర్ నియోజకవర్గం కో - ఆర్డినేటర్ మండలి లింగయ్యలి

## ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ కర్ణన్



**చింతపల్లి ఆగస్టు 26(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ వి. కర్ణన్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించ ుకుని చింతపల్లి మండల కేంద్రంలో ఆయన శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సాయినాథ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ్య ట్రస్టు సభ్యులు కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కొమర్శెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**నల్గొండ, ఆగస్టు 26 (మనం న్యూస్ ):** అంగన్‌వాడీల పక్షపాతని మరో మారు సీఎం కేసీఆర్ రుజువుచేశారని జిల్లా అంగన్‌వాడీ టీచర్ , హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు మజ్జిగపు సునిత అన్నారు. శనివారం స్థానిక క్లాక్‌టవర్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలను గుర్తించి మూడుసార్లు వేతనం పెంచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. 4వేలు జీతం ఉన్న అంగన్‌వాడీల జీతం 13,650 ఇవ్వడంతోపాటు పీఆర్‌సీకి అనుబంధంగా అంగన్‌వాడీల వేతనాలు చేశారన్నారు. ఇవే కాక రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లేని టీచర్లకు లక్ష రూ. , ఆయాలకు 50వేలు ఇవ్వడంతోపోటు ఆసరా పెన్షన్లు కూడా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు పుట్ట సునీత, యన్న శశికళ, నాయకురాళ్లు జ్యోతి, రజిత, మంగ, గీత, రేణుక, పారిజాత, సత్యావతి, సరిత, సైదమ్మ, నాజిమ, సోని తదితరులు పాల్గొన్నారు.

## హీరో గ్లామర్ 125 సిసి బైక్ ప్రారంభం



**నల్గొండ- ఆగస్టు 26 (మనం న్యూస్) :** హీరో గ్లామర్ 125 సిసి మోటార్ వెహికల్ ను పట్టణ మెకానిక్ ల సంఘం అధ్యక్షులు పాషా ఉపాధ్యక్షులు రషీద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక హంగులతో బైకు చాలా బాగుంది అని అన్నారు. వెంకటరమణ మోటార్స్ అధినేత గట్టు వెంకన్న మాట్లాడుతూ ప్రస్తుతం గ్లామర్ బైక్ లో మొబైల్ చార్జర్, డిజిటల్ మీటర్ సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెంకటరమణ మోటార్స్ మేనేజర్ సైదులు, సిబ్బంది పద్మాకర్, మెకానిక్లు దామోదర్ రెడ్డి, అశ్రఫ్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ హైస్కూల్లో ఘనంగా బోనాల పండుగ



**నల్గొండ- ఆగస్టు 26(( మనం న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా జరిగే బోనాల పండుగ చిన్నారులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించడానికి నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ లో ఎస్.ఎస్ హై స్కూల్లో శనివారం ఘనంగా బోనాల పండుగను విద్యార్థులతో కలిసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సత్య శ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడంలో భాగంగా ఉత్సవాలు నిర్వహించినట్లు, అమ్మవారి బోనం సమర్పించడం, తదితర కార్యక్రమాలను చిన్నారులతో నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు పోతరాజు, అమ్మవారు ,పులివేదనలో విద్యార్థులు అందరూ సంస్కృతిక కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలలో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.